ప్రకాశం జిల్లా                                                                                   తేది:22.10.2022

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపియస్ గారు

పోలీసులు వినియోగించే ఆయుధాలు, పరికరాలు, సాధనాలు, సాంకేతిక ఉపకరణాల గురించి విద్యార్థులకు స్వయంగా వివరించిన జిల్లా ఎస్పీ గారు

పోలీసుల విధులు, వారు వాడే ఆయుధాలు, బాధ్యతలు తదితర అంశాలను విద్యార్థి దశలోనే తెలుసుకోడానికి ఓపెన్ హౌస్ కార్యక్రమం దోహదపడుతుంది:జిల్లా ఎస్పీ గారు

పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఏటా అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే స్మారకోత్సవాలలో భాగంగా ఈ రోజు ప్రకాశం జిల్లా ఎస్పీ గారు పోలీసు ఆయుధాల ప్రదర్శన (OPEN HOUSE ఎగ్జిబిషన్) ను ఒంగోలులోని పోలీస్ కళ్యాణ మండపంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు విధి నిర్వహణలో వాడే పోలీస్ లు ఉపయోగించే ఆయుధాలు, వాటి పనితీరు, పరికరాలు సాంకేతిక సాధనలను గురించి ఎస్పీ గారు స్వయంగా విద్యార్థులకు వివరించారు. ఈ ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్ కు విద్యార్థులు తరలి వచ్చి తిలకించాలని జిల్లా ఎస్పీ గారు తెలియజేసినారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీ గారు మాట్లాడుతూ 1959వ సంవత్సరం, అక్టోబర్ 21న సీఆర్‌పీఎఫ్ జవాన్‌లు భారత్, చైనా సరిహద్దుల్లో ఉన్న లడక్ ఆక్సాయ్‌చిన్ వద్ద చైనా సైనికులను ప్రతిఘటిస్తూ చివరి రక్తం బొట్టు వరకు పోరాడి దేశ కోసం అశువులు బాసారని, ఆ పోలీసు అమరులను స్మరించుకోవడంతో పాటు సమాజంలో పోలీసుల పాత్ర, విధులు, త్యాగాలపై ప్రజల్లో అవగాహన తీసుకొచ్చేందుకు స్మారకోత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పోలీసుల విధులు, వారు వాడే ఆయుధాలు, పరికరాలు, బాధ్యతలు, శాంతిభద్ర నిర్వహణ తదితర అంశాలను విద్యార్థి దశలోనే తెలుసుకోడానికి ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ లోని మరియు సర్కిల్, సబ్ డివిజన్ కార్యాలయంలో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి పోలీసులు పనితీరు, రికార్డుల నిర్వహణ గురించి విద్యార్థులకు వివరించడం జరిగిందని తెలియజేసారు. విద్యార్థులు బాగా చదువుకొని, క్రమశిక్షణ అలవర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ వారోత్సవాల్లో భాగంగా రేపు పోలీసులకు ప్రజలకు మెడికల్ క్యాంపు నిర్వహించబడుతుందని తెలియజేశారు.

ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమాలో పోలీసులు వాడే GF రైఫిల్, .380 రివాల్వర్, ఏకే-47, 9 MM గ్లాక్ పిస్టల్., .303 LMG(లైట్ మెషిన్ గన్).7.62 MM SLR, , ఫెడరల్ గ్యాస్ గన్, వియల్ పిస్టల్,.303 రాయిట్ గన్, 9 mm కార్బన్, ఇన్ శాస్ రైఫిల్, MP5K గన్స్, MP5A3 గన్స్, 51MM మోర్టార్, మల్టీ షెల్ లాంచర్, 12 బోర్ పంప్ యాక్షన్ గన్, Sniper గన్ , మెటల్ డిటెక్టర్, డ్రాగన్ లైట్, ర్యాకర్, బాంబు డిస్పోజల్ పరికరాలు, బాంబ్ బ్లాంకెట్, గ్రెనేడ్

*HE 36*, గ్యాస్ గ్రెనేడ్, పలు పరికరాలు, వివిధ రైఫిల్స్ & పిస్టల్, త్రోయింగ్ వెహికల్, బుల్లెట్ ప్రూఫ్ వెహికల్, కమ్యూనికేషన్ వాహనం, *207* వజ్ర వాహనం, కమ్యూనికేషన్ మ్యాన్ ప్యాక్ సెట్స్, నేర పరిశోధనలో ఉపయోగించే డాగ్ స్క్వాడ్ బృందాలు, సెల్ ఫోన్ సిగ్నల్స్ ఆపే జామర్, రబ్బర్ బుల్లెట్స్, ట్రాఫిక్ రూల్స్ మరియు చిహ్నలు, ట్రాఫిక్ పరికరాలు, రోడ్ సేఫ్టీ వాహనాలు, వెహికల్ ఇన్ స్పెక్షన్ మిర్రర్, నైట్ విజన్, డే విజన్ పరికరాలు, బైనాక్యులర్, పోలీస్ కంట్రోల్ రూమ్ లో ఉండే బాడి వోర్న్ కెమెరా, లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్, దిశా యాప్, దిశా వాహనాలు, డయల్ *-100 & 112* గురించి మరియు అవి పనిచేయు విధానం గురించి ఎస్పీ గారు విద్యార్థులకు, ప్రజలకు స్వయంగా వివరించారు.

ఈ కార్యక్రమంలో *ASP (*అడ్మిన్*)*కె. నాగేశ్వరరావు, *AR ASP* అశోక్ బాబు గారు, *DSB DSP* బి.మరియాదాసు, ఒంగోలు సబ్ డివిజన్ డిఎస్పీ యు.నాగరాజు, ఒంగోలు ట్రాఫిక్ డిఎస్పీ మల్లికార్జున రావు, *AR* డిఎస్పీ రాఘువేంద్రరావు, ఆర్ఐలు శ్రీహరి రెడ్డి, హరిబాబు, *RSI* లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాలు - 2022


పోలీస్ అమర వీరుల
సంస్మరణ వారోత్సవాలు - 2022
గుర్తింపులు




GARRETT
PK66












